DD9 వార్త
తెలుగు దినపత్రిక




## పంద్రాగస్టు రోజూ పచ్చి అబద్ధాలు

హైదరాబాద్: వేదిక ఏదైనా సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధాలు, అర్ధసత్యాలు, మొండి మాటలు, తొండి కూతలను వీడటం లేదు. పంద్రాగస్టు ప్రసంగంలోనూ అవే పచ్చి అబద్ధాలను వల్లెవేశారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి గోల్కొండ కోటలో జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. 16 పేజీల ప్రసంగం లో పాత అబద్ధాలనే చదివారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.2.8 లక్షల కోట్లే అప్పు చేసిందని తాజాగా పార్లమెంట్ లిఖిపూర్వకంగా సమాధానం ఇచ్చినా, రూ.8.21 లక్ష ల కోట్ల అప్పు చేశారని రేవంత్ మళ్లీ బుకాయించారు. రైతుల పథకాల అమలు, బీసీల రిజర్వేషన్, కుల గణన, ఉద్యోగాల కల్పన, హైడ్రా అంశాల్లోనూ అబద్ధాలే చెప్పారు.



## స్వదేశానికి బయల్దేరిన శుభాన్షు శుక్లా..

భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా స్వదేశానికి బయల్దేరారు. రేపు భారత్‌లో ల్యాండ్ కానున్నారు. సోమవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని శుభాన్షు కలిసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. కాగా, ఆక్సియం-4 మిషన్ ద్వారా శుభాన్షు ఇటీవలే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లి వచ్చిన విషయం తెలిసిందే.



# శ్రీ(ఛీ) హిల్స్ నిర్మాణ సంస్థ బరితెగింపు

## వట్టినాగులపల్లిలో అడ్డగోలు నిర్మాణాలు

## రంగారెడ్డి జిల్లా గండిపేటలో ఘరానా మోసాలు

- 111 జీవో సమయములోనే అక్రమాలకు తెర...
- విలాసవంతమైన విల్లాల నిర్మాణం
- 28 ఎకరాల్లో 40 పైగా విల్లాలు
- ఒక్కో భవనం రూ. 30 కోట్ల పై మాటే
- సర్వే నెంబర్ 237/పిలో రియల్ మాఫియా అడ్డగోలు దందా

డిడి9 వార్త, ప్రత్యేక ప్రతినిధి

రంగారెడ్డి జిల్లాలో  శ్రీ హిల్స్ నిర్మాణ సంస్థ,అడ్డగోలు దందాలకు తెర లేపింది, అధికార పార్టీ పెద్దల సహకారంతో 111 జీవో కి మంగళం పాడుతూ,అడ్డగోలు నిర్మాణాల వెనుక కోట్లాది రూపాయల నల్లధనం చేతులు మారినట్టు తెలుస్తుంది. అటు రాజకీయ ప్రముఖులకు, ఇటు ఉన్నత స్థాయి అధికారులకు పెద్ద ఎత్తున మామూలను ముట్ట చెప్పి, నిబంధనలకు విరుద్ధంగా శ్రీ హిల్స్ నిర్మాణ సంస్థ సాగిస్తున్న అరాచకాలకు అంతే లేకుండా పోతుంది. అధికార పార్టీకి చెందిన ప్రముఖుల భార్యలు సైతం ఈ అక్రమ వ్యాపారానికి వెన్నుదన్నుగా నిలుస్తున్నట్లు బహిరంగ చర్చేలా వినిపిస్తున్నాయి. అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీని తమ గుప్పెట్లో ఉంచుకొని శ్రీ హిల్స్ సంస్థ చేసే ప్రతి అడ్డగోలు పనికి అవినీతి అధికారులు,వెన్నుదన్నుగా ఉంటూ వస్తున్నారు.దీంతో అక్రమాలపై ఎవరు ప్రశ్నించిన,నిలదీసిన, పట్టించుకునే పరిస్థితులు లేవు.

## కేసులు పెట్టిన డోంట్ కేర్

వట్టి నాగులపల్లి కేంద్రంగా,సాగుతున్న అక్రమ నిర్మాణాల తంతుపై గతంలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు శ్రీహిల్స్ సంస్థ పై కేసులు నమోదు చేసిన ఆ సంస్థ డోంట్ కేర్ అన్నట్టుగానే వ్యవహరిస్తూ పోతుంది. కేవలం ప్రభుత్వ పెద్దలు ఆ పెద్దల సతీమణులు తమ వెంట ఉన్నారని ఒకే ఒక్క కారణంతో అధికారుల ఆదేశా లను కేసులను ఆ సంస్థ పట్టించుకో వడం లేదు. అధికార పార్టీ పెద్దలు నిర్మాణ సంస్థ ఒక సమన్వయంతోనే ఈ అవినీతి తంతును ఏదేచ్ఛగా కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే ఈ వెంచర్ల వైపు అధికారులు కన్నెత్తి చూసే ధైర్యం చేయలేకపో తున్నారని, అభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి. పైగా కింద స్థాయి అధికారులు మొదలుకొని ఉన్నత స్థాయి వరకు నిర్మాణ సంస్థ ద్వారా భారీగా ముడుపులు స్వీకరించిన పరిస్థితి ఉన్నందున శ్రీ హిల్స్ అడ్డగోలు దందాకు అడ్డుపడే వారే లేకుండా పోయారు...



# శ్రీ(ఛీ) హిల్స్ నిర్మాణ సంస్థ బరితెగింపు

- 111 జీవో సమయములోనే అక్రమాలకు తెర...
- విలాసవంతమైన విల్లాల నిర్మాణం
- 28 ఎకరాల్లో 40 పైగా విల్లాలు
- ఒక్కో భవనం రూ. 30 కోట్ల పై మాటే
- సర్వేనెంబర్ 237/పి లో రియల్ మాఫియా అడ్డగోలు దందా
- మామూళ్ల రూపంలో చేతులు మారుతున్న వందల కోట్ల నల్లధనం
- ప్రభుత్వాలనే శాసిస్తూ పనులు కానిస్తున్న వైనం
- అక్రమాల వెనుక కాంగ్రెస్ పెద్దలు
- అధికార పార్టీ పెద్దల భార్యలూ ఇందులో పాత్రదారులే....
- అసలు అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలు
- బినామీ పేర్లతో నయా దందా
- రూ. 100 కోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి

డిడి9 వార్త, ప్రత్యేక ప్రతినిధి

## శ్రీహిల్స్ నిర్మాణ సంస్థ బరితెగింపు

111 జీవో అమల్లో ఉన్న,వట్టి నాగులపల్లి గ్రామంలో ,ఆ జీవో కి పంగనామాలు పెట్టేస్తున్నారు,జీవో ని ఏ మాత్రం ఖాతరు చేయకుండా,విలాసవంతమైన,అధునాతనమైన భారీ కట్టడాలను బహిరంగంగానే నిర్మించేస్తున్నారు. జంట జలాశయాల, పరిరక్షణె లక్ష్యంగా తీసుకొచ్చిన 111 జీవో కు అవినీతి చెదలు పట్టుకుంటున్నాయి. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని వట్టి నాగులపల్లి గ్రామం 111 జీవో పరిధిలోకి కచ్చితంగా వస్తుంది,అలాంటి గ్రామంలో శ్రీ హిల్స్ అనే నిర్మాణ సంస్థ,అడ్డగోలు దందాకు పాల్పడుతుంది. వట్టి నాగులపల్లి కేంద్రంగా చేసుకొని 28 ఎకరాల్లో 40 కి పైగా విలాసవంతమైన భవనాలు నిర్మిస్తున్న,శ్రీహిల్స్ సంస్థపై కాంగ్రెస్ పెద్దల కరుణాకటాక్షాలు సైతం పూర్తిస్థాయిలో ఉండటంతో ఈ అక్రమాలకు అంతు పొంతు లేకుండా పోతుంది. ప్రభుత్వ జీవోలని పక్కన పెట్టేస్తూ ఏకపక్షంగా రియల్టర్లు చేస్తున్న అక్రమ దందా వెనుక వందల కోట్ల నల్లధనం మామూల రూపంలో చేతులు మారుతుంది. అధికార పార్టీ పెద్దలు, ఉన్నత స్థాయి అధికారులకు కోట్లల్లో ముడుపులు మొట్ట చెబుతూ శ్రీహిల్స్ సంస్థ పలు అనైతిక నిర్మాణాలకు, శ్రీకారం చుట్టి వాటిని పూర్తి చేస్తూ పోతుంది. సర్వే నెంబర్ 237/పి లో 28 ఎకరాల విస్తీర్ణంలో సాగుతున్న ఈ భారీ నిర్మాణ కుంభకోణం జంట జలాశయాల పరిరక్షణ కోసం ఏర్పాటుచేసిన 111 చట్టాన్ని పూర్తిగా తొక్కి పెట్టేస్తుంది.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చట్టాలను తుంగలో తొక్కుతూ శ్రీహిల్స్ చేస్తున్న అరాచకాల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దల సతీమనుల సైతం భాగస్వాములుగా ఉన్నారనె ఒక సంచలనమైన ప్రచారం పరుగులు తీస్తుంది.కాంగ్రెస్ పెద్దలను వారి భార్యల ద్వారా తమకు అనుకూలంగా మార్చుకునే కుయుక్తులను పన్నుతూ వస్తున్న,శ్రీ హిల్స్ నిర్మాణ సంస్థ అక్రమాలపై ప్రభుత్వం దృష్టిసారించి పూర్తిస్థాయిలో విచారణ చేసి చర్య తీసుకోకపోతే ఈ అక్రమాల వెనుక ప్రభుత్వం పాత్ర ఉందని ప్రచారం నిజమే అనిపిస్తుంది.









